## డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎంసీపీఐ(యూ)

సంగెం, మే 25: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాల్లో తప్పనిసరిగా డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వానకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు డాక్టర్లు ఆరోగ్యకేంద్రాల్లో ఉండాలని పేర్కొన్నారు. కరోనా పేరుతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, వారి భయాలను తొలగించేందుకు డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు వారికి కేటాయించిన గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. కొన్ని గ్రామాల్లో కేవలం ఆశ వర్కర్లే ఉంటున్నారని, డాక్టర్లు గాని ఏఎన్ఎంలు గాని ఉండడం లేదని ఆయన ఆరోపించారు. దవాఖానలో వైద్యానికి సరిపడా మందులను అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT: JANGOAN**
**I.A.NO. 300 OF 2023**
**IN**
**O.S.NO. 14 OF 2023**

**Between:**
Vundayala Subhashini Reddy ...Petitioner/Plaintiff
AND
Koppula Sucharitha & Others ...Respondents/Defendants
To
**Thiyya Nirmala,** W/o.Srinivas Rao, **(R-16)** Aged: Major, Occ: Agriculture, R/o.H.No.1-1-553, NIT, Kazipet, Hanmakonda, Warangal.

Please take notice that the above named plaintiffs have filed a suit against you and others seeking Partition and Separate Possession of A&B properties, along with an interim application vide **I.A.No.300/2023,** as such the Hon'ble Court was pleased to issue notice to you i.e. **Respondent No. 16** by way of paper publication and posted the matter on 12-06-2025 for appearance and counter, therefore you i.e. **Respondent No. 16** are hereby informed to appear on the said date either in person or through your counsel before the Hon'ble Court at 10:30 a.m., failing which the matter will be adjudicated on merits without your presence.

**//By Order of the Court//**
**Vennamraj Venkateshwar Rao, Vennamraj Vijay Kumar, Vennamraj Pranay Kumar, Advocates**
Office "VENNAMRAJ ASSOCIATES", 110 & 111, 1st Floor, Jade Arcade, Paradise Circle, M.G.Road, Secunderabad-500011, **Cell No. 9247555555.**

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT: JANGOAN**
**I.A.NO. 782 OF 2024**
**IN**
**O.S.NO. 14 OF 2023**

**Between:**
Vundayala Subhashini Reddy ...Petitioner/Plaintiff
AND
Koppula Sucharitha & Others ...Respondents/Defendants
To
**Thiyya Nirmala,** W/o.Srinivas Rao, **(R-16)** Aged: Major, Occ: Agriculture, R/o.H.No.1-1-553, NIT, Kazipet, Hanmakonda, Warangal.

Please take notice that the above named plaintiffs have filed a suit against you and others seeking Partition and Separate Possession of A&B properties, along with an interim application vide **I.A.No.782/2024,** as such the Hon'ble Court was pleased to issue notice to you i.e. **Respondent No.16** by way of paper publication and posted the matter on 12-06-2025 for appearance and counter, therefore you i.e. **Respondent No.16** are hereby informed to appear on the said date either in person or through your counsel before the Hon'ble Court at 10:30 a.m., failing which the matter will be adjudicated on merits without your presence.

**//By Order of the Court//**
**Vennamraj Venkateshwar Rao, Vennamraj Vijay Kumar, Vennamraj Pranay Kumar, Advocates**
Office "VENNAMRAJ ASSOCIATES", 110 & 111, 1st Floor, Jade Arcade, Paradise Circle, M.G.Road, Secunderabad-500011, **Cell No. 9247555555.**

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT: JANGOAN**
**O.S.NO. 14 OF 2023**

**Between:**
Vundayala Subhashini Reddy ...Plaintiff
AND
Koppula Sucharitha & Others ...Defendants
To
**Thiyya Nirmala,** W/o.Srinivas Rao, **(D-16)** Aged: Major, Occ: Agriculture, R/o.H.No.1-1-553, NIT, Kazipet, Hanmakonda, Warangal.

Please take notice that the above named plaintiff have filed a suit against you and others seeking Partition and Separate Possession of A&B properties, as such the Hon'ble Court was pleased to issue notice to you i.e. **Defendant No.16** by way of paper publication and posted the matter on 12-06-2025 for appearance, therefore you i.e. **Defendant No.16** are hereby informed to appear on the said date either in person or through your counsel before the Hon'ble Court at 10:30 a.m., failing which the matter will be adjudicated on merits without your presence.

**//By Order of the Court//**
**Vennamraj Venkateshwar Rao, Vennamraj Vijay Kumar, Vennamraj Pranay Kumar, Advocates**
Office "VENNAMRAJ ASSOCIATES", 110 & 111, 1st Floor, Jade Arcade, Paradise Circle, M.G.Road, Secunderabad-500011, **Cell No. 9247555555.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

jobs Apply Now!

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
**NT-325336**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
**9182777552**
HANAMKONDA
**9182777563**
WARANAGAL
**9182777556**
JAYASHANKAR BHUPALPALLY
**9182777135**
MULUGU
**9182777135**
MAHABUBABAD
**9182777557**
JANGAON
**9182777565**

## ఎమ్మెల్యే అండతో మట్టి తవ్వకాలు

**బీఆర్ఎస్ నాయకుడు బోడకుంట్ల ప్రకాశ్**

గీసుగొండ, మే 25: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అండతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలో ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు చేపట్టారని బీఆర్ఎస్ మండల నాయకుడు బోడకుంట్ల ప్రకాశ్ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారుల అనుమతులు లేకుండా కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్యే అనుమతి లెటర్లు ఇస్తున్నట్లు విమర్శించారు. గంగదేవిపల్లిలో కాంగ్రెస్ నాయకుడు మట్టి తవ్వి వెంచర్లకు అమ్ముకునేందుకు ఎమ్మెల్యే లెటర్ ఇవ్వడం దారుణమన్నారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా చెరువులు, కాకతీయ కెనాల్ వెంట ఉన్న మొరాన్ని అనుమతి లేకుండానే రాత్రీ పగలు తేడా లేకుండా ప్రైవేటు వ్యక్తులకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**టిప్పర్లపై కేసు నమోదు**

మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను శనివారం అర్ధరాత్రి మనుగొండ గ్రామస్తులు అడ్డుకొని పోలీసులు అప్పగించారు. ఈ మేరకు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ మహేందర్ తెలిపారు. గ్రామస్తులు ఏడు టిప్పర్లను ఆపారని, సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకునే సరికి అందులో ఆరు టిప్పర్లు వెళ్లిపోయాయని, మట్టి లోడ్‌తో ఉన్న ఒక టిప్పర్ పట్టుకొని స్టేషన్‌కు తరలించి యజమాని రాజుపై కేసు నమోదు చేశామన్నారు. సోమవారం తహసీల్దార్ ఎదుట హాజరు పరుస్తామన్నారు. మట్టి తరలించే టిప్పర్లకు ఎలాంటి అనుమతి లేదన్నారు.

**నేడు బల్దియా కార్యాలయంలో గ్రీవెన్స్**

వరంగల్, మే 25: బల్దియా కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే తెలిపారు. నేడు ఉదయం 11 గంటల నుంచి గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తామని పేర్కొన్నారు.

# వామ్మో.. మిల్స్‌కాలనీ ఠాణా

- **వివాదాలకు కేంద్ర బిందువు**
- **ఇక్కడ పోస్టింగ్ అంటే హడలి పోతున్న అధికారులు**



కరీమాబాద్, మే 25: వివాదాలకు కేరాఫ్‌గా మిల్స్‌కాలనీ ఠాణా మారింది. ఇక్కడ విధులు నిర్వర్తిచడం కత్తిమీద సాముగా మారింది. వెనుకబడిన ప్రాంతంగా పేరున్న ప్రాంతాలు మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తాయి. నిత్యం పదుల కేసులతో స్టేషన్ బిజీగా ఉంటుంది. దీనికితోడు ఇక్కడి రాజకీయ పరిస్థితులు పోలీసులకు తలనొప్పిగా మారుతున్నాయి. ప్రతి కేసులో రాజకీయ జోక్యంతో పోలీసులు వణికిపోతున్నారు. మిల్స్‌కాలనీ ఠాణాకు పోస్టింగ్ అంటే హడలి పోతున్నారు. ఇటీవల జరిగిన పరిణామాలతో మిల్స్‌కాలనీ స్టేషన్‌కు రావాలంటే పోలీస్ అధికారులు భయపడుతున్నారు. ఇటీవల సీఐ వెంకటరత్నం సస్పెండ్ అయ్యారు.

గతంలో పని చేసిన అనేక మంది అధికారులు అనేక వివాదాల్లో ఇరుక్కొని బదిలీ అయ్యారు. ఈ పరిణామాలతో మిల్స్‌కాలనీ స్టేషన్‌కు ఏ పోలీస్ అధికారి రావడానికి సుముఖంగా లేన్నట్లు సమాచారం. ఇక్కడ రోజువారీ ఫిర్యాదులు అధికంగా ఉండడంతోపాటు రాజకీయ ఒత్తిళ్లకు లోబడి పనిచేయకుంటే మనుగడ కష్టమన్న భావన అధికారుల్లో ఉన్నట్లు తెలుస్తున్నది. అనవసరంగా రిస్క్ చేయడం ఎందుకని చాలా మంది మిల్స్‌కాలనీ ఠాణాను వద్దనుకుంటున్నట్లు సమాచారం.

**అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్**

మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో లా అండ్ అర్డర్ అదుపు తప్పిందన్న ఆరోపణలు ఉన్నాయి. కొంతకాలంగా మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్యలు, దాడులు లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందన్న ఆరోపణలకు అద్దం పడుతున్నాయి. వారం రోజుల క్రితం సస్పెండ్ అయిన సీఐ వెంకటరత్నం స్థానంలో ఎవరికి పోస్టింగ్ ఇస్తారనే దానిపై ఆసక్తి నెలకొంది. పాత.. కొత్త అధికారులపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులకు పోలీస్‌స్టేషన్‌తోపాటు ఏరియాపై అవగాహన ఉంటుందని, అలా చేస్తే లా అండ్ ఆర్డర్ సైతం కంట్రోల్ చేయడం సులువగా మారుతుందని పలువురు భావిస్తున్నారు. అయితే, పాత వారు కాకుండా కొత్త అధికారి అయితే బాగుంటుందనే వాదనలూ వినిపిస్తున్నాయి. పలువురు అధికారులు మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌కు వచ్చేందుకు సుముఖంగా ఉన్నప్పటికీ ఇక్కడి రాజకీయ జోక్యం భరించలేమని వెనకడుగు వేస్తున్నట్లు విస్వశనీయ సమాచారం. రాజకీయ నేతలు బాగానే ఉంటున్నారు. పోలీసులు బలవుతున్నారని ఆ వర్గాలే అంటున్నాయి. ఇటీవల మిల్స్‌కాలనీ ఠాణాలో జరిగిన పరిణామాలు ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు. వివాదాలకు కేంద్రంగా మారిన మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించడమంటే కత్తిమీద సాములా ఉంటుందని చెబుతున్నారు. ఏదేమైనా సంక్లిష్టమైన ఠాణాకు సిన్సియర్ పోలీస్ ఆఫీసర్‌కు పోస్టింగ్ ఇవ్వాలన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



స్టేషన్ ఆవరణలో మొక్క నాటుతున్న ఏసీపీ వెంకటేశ్

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ

పర్వతగిరి/గీసుగొండ, మే 25: పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను మామునూరు ఏసీపీ ఎన్.వెంకటేశ్ ఆదివారం సందర్శించారు. మామునూరు ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయనకు సిబ్బంది పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఏసీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సూచనలు చేశారు. అనంతరం ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పర్వతగిరి సీఐ బీ రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై బీ ప్రవీణ్, ప్రొబేషనరీ ఎస్సై బీ స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, ఏసీపీ వెంకటేశ్ గీసుగొండ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు సీఐ మహేందర్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం ఏసీపీ రికార్డులు, స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట ఎస్సై కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

## ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం

**ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపు**

వరంగల్ చౌరస్తా, మే 25: ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడానికి మహాసభలను విజయవంతం చేయాలని ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. వెంకట్రామ జంక్షన్‌లోని ఎంసీపీఐ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శివనగర్‌లోని సాయి కన్వెన్షన్‌లో ప్రజాసంఘాల ప్రదర్శన, సాయంత్రం నుంచి రాత్రి పది గంటల వరకు ఇస్లామియా గ్రౌండ్‌లో రైతు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను ఎండగట్టి, ప్రజా చైతన్యాన్ని తీసుకురావడం ద్వారా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడానికి ఎంసీపీఐ సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బాషకర్ల బాబు, ఎం.అరుణ్‌కుమార్, బాషుపాక రమేశ్, బల్సుకూరి నర్సయ్య, తాటికొండ రవి, మాదం తిరుపతి, రాజేశ్, రాకేశ్, సంపత్ పాల్గొన్నారు.

## 'గోక'కు అరుదైన గౌరవం అభినందనీయం

నల్లబెల్లి, మే 25: గోక రామస్వామికి అరుదైన గౌరవం లభించడం అభినందనీయమని గవర్నర్ ఎలెక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ 303 నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లూరి శ్రీనివాస్ అన్నారు. ఏపీలోని అమలాపురంలో కోనసీమ చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణానికి చెందిన వనప్రేమీ అవార్డు గ్రహీత, శాంతివనం రూపకర్త గోక రామస్వామికి చిత్రకల మిత్ర అవార్డు ప్రదానం చేశారు. ఈ మేరకు పట్టణంలో స్థానిక వాకర్స్ అసోసియేషన్ బృందం ఆదివారం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లూరి స్వామిగౌడ్, పైడయ్య, అహ్మద్, కార్యదర్శి ఆడెపు సదానందం, సంకినేని కృష్ణ, పవిత్రన్, పృథ్వీరాజ్, భిక్షపతి, పూల్‌సింగ్, మోహన్, చంద్రమౌళి, అశోక్, ప్రభాకర్, గోక వినోద పాల్గొన్నారు.

## 'ఓంకార్ పేరును ఉచ్చరించే హక్కు మోర్తాల చందర్‌రావుకు లేదు'

దుగ్గొండి, మే 25: ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో అనేక ప్రజా ఉద్యమాలు చేసి, భూస్వామ్య అసాంఘిక శక్తుల కుట్రలను ఎదుర్కొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్, ఎంసీపీఐ పేరును ఉచ్చరించే నైతిక హక్కు మోర్తాల చందర్‌రావుకు లేదని డివిజన్ కార్యదర్శి ఎండీ రాజసాహెబ్ అన్నారు. మండలంలోని రేబల్లెలో ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. ఎంసీపీఐ రాష్ట్ర మహాసభల పేరుతో చందర్‌రావు చేస్తున్న కుట్రలను పార్టీ కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బాబురావు, మాజీ సర్పంచ్ హుస్సేన్, ఏఐసీటీయూ అధ్యక్షుడు భాస్కర్, కార్యకర్తలు చేరాలు, చంద్రర్‌రావు, సుధాకర్, లాల్, బాబురావు, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# చెరువుకట్టపై అసాంఘిక కార్యకలాపాలు

- **చిన్నవడ్డేపల్లి చెరువు కట్టపై గంజాయి తాగుతున్న యువకులు**
- **దేశాయిపేటలో అర్ధరాత్రి దాటే వరకూ బెల్ట్‌షాపుల నిర్వహణ**



దేశాయిపేట వడ్డేపల్లి చెరువు కట్ట ప్రాంతం

పోచమ్మమైదాన్, మే 25: వరంగల్ దేశాయిపేట పరిధిలోని చిన్నవడ్డేపల్లి చెరువు కట్ట అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. దేశాయిపేట ఏరియాలోని 12, 13 డివిజన్ల పరిధిలో గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వడ్డేపల్లి, ఎల్‌బీనగర్ చెరువు కట్ట కింది ప్రాంతాన్ని యువత అడ్డాగా మార్చుకున్నట్లు తెలుస్తున్నది. చెరువు కట్ట రోడ్డులోని చెట్ల కింద గంజాయి దందా కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కొంతమంది యువకులు గంజాయికి బానిస కావడం, ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు ఉండడంతో తెలిసీతెలియని వయస్సులో ఉన్న పిల్లలు గంజాయికి అలవాటు పడుతున్నట్లు సమాచారం. గంజాయి అవసరం ఉన్నవారు ముందుగానే దూర ప్రాంతంలో డబ్బులు ఇవ్వడం, ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా డబ్బులు చెల్లించి, గంజాయి మాత్రం వడ్డేపల్లి చెరువుకట్టపై ఉన్న చెట్ల కింద పెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. యువకులు వచ్చి దాన్ని తీసుకొని తాగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయాన్ని స్థానికులు పలుసార్లు పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదనే ఆరోపిస్తున్నారు. అలాగే, దేశాయిపేటలోని పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపుల్లో ఉదయం నుంచి అర్ధరాత్రి దాటే వరకూ మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కొన్ని షాపుల్లో 24 గంటలూ మద్యం లభిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసుల దాడులు లేకపోవడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు జరుపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఈ ప్రాంతంలో రాత్రి వేళల్లో రోడ్డు పైనుంచి నడిచి వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని స్థానికులు, మహిళలు వాపోతున్నారు.

**మందుబాబులకు అడ్డా..**

కరీమాబాద్: ఖాళీ ప్రదేశాల్లో మద్యం తాగినే చర్యలు తీసుకుంటామని వరంగల్ సీపీ హెచ్చరించినా.. మందుబాబుల తీరు మారడం లేదు. వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలుచోట్ల మందుబాబులు హల్‌చల్ చేస్తూనే ఉన్నారు. కరీమాబాద్‌లోని సరస్వతి ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఎంఎస్‌పీ గార్డెన్ వీధిలో గంజాయి, మందుబాబులకు అడ్డాగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రాత్రి వేళల్లో గుంపులుగా వచ్చి రోడ్డుపై, పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మందుబాబులు మద్యం సేవిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రాత్రిపూట ఈ దారిలో వెళ్లాలంటే ప్రజలు, మహిళలు బెంబేలెత్తుతున్నారు. పోలీసులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# గోదాములు ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే..

- **వాటిని వినియోగించడంలో కాంగ్రెస్ సర్కారు విఫలం**
- **నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్**



శ్రీనివాస్

నల్లబెల్లి, మే 25: అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు గోదాములు ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదేనని నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం మండలానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని నర్సంపేట, నర్సంపేట రూరల్, నల్లబెల్లి, ఖానాపురం, దుగ్గొండి, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షా 29 వేల మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించిందని వివరించారు. ప్రస్తుత సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క బస్తాను కూడా గోదాముల్లో డంప్ చేయకపోయిందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో 60 వేల మెట్రిక్ టన్నుల ప్రైవేటు గోదాములు ఉండగా, ఎస్ డబ్ల్యూ 20 వేల మెట్రిక్ టన్నులు, ప్రభుత్వ గోదాములు 49 వేల మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం లక్షా 29 వేల మెట్రిక్ టన్నుల గోదాములను కేసీఆర్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందనని గుర్తుచేశారు. వాటిని వినియోగించుకోవడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

కాశీబుగ్గ, మే 25: గ్రేటర్ వరంగల్‌లో విలీనమైన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ 14వ డివిజన్‌లోని ఎస్ఆర్‌నగర్, ఎన్టీఆర్‌నగర్ ప్రాంతాల్లో ఆదివారం ఆయన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజలందరూ పార్టీలకతీతంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా వెంటనే డయల్ యువర్ ఎమ్మెల్యే నంబర్ 8096107107కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్యే 3వ డివిజన్‌లోని దివ్యాంగుల కాలనీలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

ఖానాపురం,మే 25: పేకాడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసిన ఘటన మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ధర్మారావుపేట గ్రామ శివారులోని క్వారీలో కొంత మంది పేకాడుతున్నారనే సమాచారం పోలీసులకు అందింది. వెంటనే పోలీసులు క్వారీ ప్రాంతానికి చేరుకొని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని నుంచి రూ. 20,150 నగదు, 4 సెల్ ఫోన్లు, 3 బైక్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ప్రొబేషనరీ ఎస్సై పవన్ తెలిపారు.

## సమస్య చెప్పకుందామంటే ఫోన్ ఎత్తరు

**సోషల్‌మీడియాలో కాంగ్రెస్ కార్యకర్త ఆవేదన**

కరీమాబాద్, మే 25: 'నేను కాంగ్రెస్ కార్యకర్తగా, 41వ డివిజన్ సోషల్‌మీడియా కో ఆర్డినేటర్‌గా పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్నా. నాకు వచ్చిన ఓ సమస్యను చెప్పుకుందామని ఫోన్ చేస్తే మంత్రి సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, వారి పీఏ ఎవ్వరూ ఫోన్ ఎత్తడం లేదు' అంటూ ఓ వ్యక్తి ఆడియో రికార్డ్ ఆదివారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఫోన్లు చేసినా, మెసేజ్‌లు పెట్టినా స్పందించకుంటే ఎందకని ప్రశ్నించారు. చేతగాకపోతే పక్కకు జరగండని, కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే మంచిగుండే, ప్రభుత్వం ఏర్పడినంక పట్టించుకోవడం లేదంటూ తన ఆవేదనను ఆడియో రూపంలో వెళ్లగక్కాడు.

**చికిత్స పొందుతూ ట్రాన్స్‌జెండర్ మృతి**

ఖిలావరంగల్, మే 25: చికిత్స పొందుతూ ఆదివారం ఓ ట్రాన్స్‌జెండర్ మృతి చెందింది. వరంగల్ జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ పీ రాజు కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొల్లెపల్లికి చెందిన ట్రాన్స్‌జెండర్ మిరియాల ఐశ్వర్య(35) ఈ నెల 24న చింతల్ అబ్బనికుంట ఆలయ సమీపంలో పట్టాలు దాటుతోంది. ఈ క్రమంలో రైలు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడింది. అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

**ఫస్టియర్‌లో 89, సెకండియర్‌లో 34 మంది గైర్హాజరు**

గిర్మాజీపేట, మే 25: ఇంటర్ ఫస్టియర్ మ్యాథ్స్–1బీ, జువాలజీ పరీక్షకు 1333 మందికి 1244 విద్యార్థులు హాజరై 89 గైర్హాజరు అయ్యారు. సెకండియర్ మ్యాథ్స్–2బీ, జువాలజీ పరీక్షకు 740 విద్యార్థులకు 706 హాజరై 34 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో జ్ఞానేశ్వర్ తెలిపారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని పేర్కొన్నారు.

**తాపీమేస్త్రీల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక**

వరంగల్‌చౌరస్తా, మే 25: నగరంలోని సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో వరంగల్ పట్టణ గృహ నిర్మాణ తాపీమేస్త్రీల సంఘం అధ్యక్షుడిగా శీలం సుధాకర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా దామెర లింగయ్య, కార్యదర్శిగా దుబ్యాల కృష్ణయ్య, కోశాధికారిగా సదాశివుడు, సహాయ కార్యదర్శిగా ఐలయ్య, ఆర్గనైజర్‌గా సదానందం, స్టోర్స్ ఇన్‌చార్జిగా దామెర లక్ష్మయ్య ఎన్నికయ్యారు.

**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం**

నెక్కొండ, మే 25: మండలంలోని దీక్షకుంటకు చెందిన శిరబోయిన లక్ష్మణ్ చింతచెట్టు పైనుంచి జారి పడి మృతి చెందాడు. దీక్షకుంట గ్రామ వాట్సాప్ గ్రూపు సభ్యులు విరాళాలు సేకరించారు. ఈ మేరకు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. గ్రూపు సభ్యులు పులి సుధాకర్‌గౌడ్, అనంతగిరి సూరయ్య, శిరబోయిన యాకాంబ్రం, చీపురు భాస్కర్, బండారు కుమారస్వామి పాల్గొన్నారు.

**ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం**

నెక్కొండ, మే 25: ఎస్సెస్సీ, సీబీఎస్ఈ, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన ఉమ్మడి గొట్లకొండ గ్రామ పరిధిలోని విద్యార్థులను హతీరాం ఫౌండేషన్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్, హతీరాం సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు భూక్యా మోహన్, భూక్యా జనార్దన్, సనావత్ అమకానిస్టేబుల్‌తోపాటు విద్యార్థులు భూక్యా కార్తీక్, ఎం.యోగి, గుగులోత్ సాయి, భూక్యా వినయ్, గుగులోత్ వెంకి, గుగులోత్ రాంచందర్, గుగులోత్ త్రిష, భూక్యా హరి, బానోత్ సిద్ధార్థ్, నేతావత్ అంజి, కునుసోత్ నిషా, కునుసోత్ దిల్‌కుష్, భూక్యా ఐషప్రియ పాల్గొన్నారు.



చెట్లు పెరిగి నిరుపయోగంగా మారిన కమ్యూనిటీ హాల్

## నిరుపయోగంగా కమ్యూనిటీ హాల్

కరీమాబాద్, మే 25: ఇండ్లు లేని నిరుపేదలకు చివరి మజిలీ సమయంలో ఉపయోగపడాలనే సంకల్పంలో ఉర్సుగుట్ట వద్ద శ్మశాన వాటిక సమీపంలో గత ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి కమ్యూనిటీ హాల్ నిర్మించింది. ప్రజలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దాల్సిన అధికారులు పట్టించుకోపోవడంతో గోడలు కూలి, చెట్లు పెరిగి నిరుపయోగంగా మారింది. దీంతో ప్రజాధనం వృథాగా పోతున్నది. అధికారులు స్పందించి కమ్యూనిటీ హాల్‌ను వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## 'వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి'

కాశీబుగ్గ, మే 25: వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లింలు కోరారు. ఆలిండియా పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు ఆదివారం ర్యాలీ నిర్వహించి ఎల్‌బీనగర్‌లో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సర్వర్ పాషా, ముఖ్తార్ అహ్మద్, డాక్టర్ షేక్‌హుస్సేన్, నజీర్, అఖీల్, ఇబ్రహీం, ఆరీఫ్, కార్పొరేటర్ పుర్కాన్ పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో కాలిన గృహోపకరణాలు

వర్ధన్నపేట, మే 25: షార్ట్ సర్క్యూట్‌తో విద్యుత్ మీటర్లు, గృహోపకరణాలు దగ్ధమైన ఘటన మండలంలోని ఇల్లందలో ఆదివారం జరిగింది. గ్రామంలోని కడారిగూడెం రోడ్డులో చెట్టు విరిగి హెచ్‌టీ లైన్‌పై పడింది. ఆ వైర్లు కింద ఉన్న ఎల్‌టీ లైన్‌పై పడ్డాయి. దీంతో ఒక్కసారిగా ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయి సుమారు 120 గృహాల్లో విద్యుత్ మీటర్లతోపాటు ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, టీవీలు, ఇతర విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి. ఒక్కో ఇంట్లో రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. సాయంత్రంలోగా మరమ్మతులు చేసి గ్రామానికి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

## 'అపూర్వ' సమ్మేళనం

రాయపర్తి/గీసుగొండ, మే 25: రాయపర్తి మండలంలోని కొత్తూరు జడ్పీహెచ్ఎస్ 2003–04 బ్యాచ్, గీసుగొండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ 1996–97 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆయా పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆత్మీయ పలకరింపుల మధ్య సాగింది. ఈ సందర్భంగా బాల్యమిత్రులంతా ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అలాగే, ఆర్థిక పరిస్థితులు, కష్టసుఖాలను తెలుసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు.




ఆనాటి గురువులతో కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న రాయపర్తి మండలం కొత్తూరు, గీసుగొండ జడ్పీహెచ్ఎస్‌ల విద్యార్థులు

# ఏళ్లు గడుస్తున్నా వెలగని లైట్లు

- **శిథిలావస్థకు చేరిన స్తంభాలు**
- **ప్రజాధనం నిరుపయోగం**
- **అంధకారంలో చారిత్రక ఖిల్లా**



కోటలో తుప్పు పడుతున్న ఫసాడ్ లైట్ స్టాండ్లు

ఖిలావరంగల్, మే 25: మహోజ్వలంగా వెలిగిన కాకతీయుల సామ్రాజ్యం ముష్కరుల కుయుక్తులతో చేపట్టిన దండయాత్ర వల్ల అంధకారంలోకి వెళ్లినా.. కాకతీయుల పౌరుషం, జనరంజక పాలన, కీర్తి ప్రతిష్టలు అజరామరం. దేశ, విదేశాల నుంచి ఎందరెందరో పర్యాటకులు, చరిత్రకారులు ఆసక్తిని మూటగట్టుకొని ఓరుగల్లు కోటలోకి అడుగు పెడుతూ తమ అనుభూతలను పంచుకుంటున్నారు. శత్రుదుర్భేద్యమైన రాతి కట్టాలు, ఆలయాల నిర్మాణ శైలీ, కాకతీయుల పరిపాలన దక్షతను కీర్తిస్తూనే ఉన్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. వచ్చిన పర్యాటకులు తిరిగి వెళ్తున్న క్రమంలో మౌలిక వసతుల కల్పనలో కోట వెనుకబడి ఉందనే ప్రచారం చేస్తుండడం పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనం. బీఆర్ఎస్ హయాంలో మౌలిక వసతులు కల్పించారు. పర్యాటకులు రాత్రి వేళలో కూడా కోట అందాలను వీక్షించేందుకు చుట్టూ విద్యుద్దీపాలు ఏర్పాటు చేసేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఐదు కిలో మీటర్ల చుట్టూ ఉన్న రాతికోటకు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. ట్రయల్ రన్ కూడా సక్సెస్ చేశారు. నాటి పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతులమీదుగా రాతికోట ఉత్తర ద్వారం వద్ద ఫసాడ్ లైట్లతోపాటు కోట చుట్టూ ఉన్న లైట్లను ప్రారంభించారు.

**విఫలమైన అధికార యంత్రాంగం**

ఇక నాటి నుంచి నేటి వరకు లైట్లను వెలిగించేందుకు సిబ్బందిని నియమించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే ఆరోపణలున్నాయి. లైట్లను ఏర్పాటు చేయడమే మా డ్యూటీ, వాటి నిర్వహణ మాది కాదంటూ ఓ శాఖ, మాకు వాటి బాధ్యత అప్పగించలేదంటూ మరో శాఖ అధికారులు పరస్పరం దాటవేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాలతోపాటు స్విచ్ బోర్డులు శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకునే నాథుడే లేడని స్థానికులు విమర్శిస్తున్నారు. అలాగే, సుమారు రూ. 6 కోట్లతో ఏర్పాటు చేసిన ఫసాడ్ లైట్ల పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ఉత్తర ద్వారం వద్ద ఫసాడ్ లైట్లను జిల్లా స్థాయి అధికారులు వచ్చినప్పుడు మాత్రమే వెలిగిస్తున్నారు. తుప్పు పట్టిపోతున్న ఫసాడ్ స్తంభాలు, కోట చుట్టూ ఉన్న విద్యుత్ లైట్ల నిర్వహణను గాలికొదిలేసి వాటి కోసం సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేశారు. వారు విధులు నిర్వర్తించేందుకు రెడీమేడ్ ఇల్లును ఏర్పాటు చేయడం హాస్యాస్పదంగా ఉందని స్థానికులు అంటున్నారు. కాకతీయుల కీర్తిని మరింత పెంచేలా కనీస, మౌలిక వసతులు కల్పించాలని పర్యాటకులు, కోట వాసులు కోరుతున్నారు.




విద్యుత్ లైట్ల కోసం ఏర్పాటు చేసిన పవర్ బాక్స్, కోట చుట్టూ ఏర్పాటు చేసిన లైట్లు